ప్రజాశక్తి
బుధవారం 2 ఆగస్టు 2023 5 అనంతపురం

రిలేదీక్షల్లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యం

◆ శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి
◆ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు ◆ కలెక్టరేట్ వద్ద రిలే దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీసత్యసాయి, శ్రీరామ్‌రెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం అడుగడుగునా నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నాయని, ఈ పద్ధతి విడనాడి కార్మికులకు తక్షణం పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీసత్యసాయి శ్రీరామిరెడ్డి కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి, శ్రీరామ్‌రెడ్డి తాగునీటి పథకం కార్మికులు కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలను ప్రారంభించారు. ఓబులు ముఖ్య అతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ వాటర్ సప్లైయ్ (ఆర్‌డబ్ల్యూఎస్) శ్రీరామ్ రెడ్డి శ్రీసత్యసాయి వాటర్ స్కీములలో 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కార్మికులు పని చేస్తున్నారని చెప్పారు. వేలాది గ్రామాలకు సురక్షితమైన నీరు అందిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. కార్మికులకు వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. సమస్యలపై జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులకు అనేక మార్లు విన్నవించినా, దశలవారీగా నిరసనలు, ఆందోళనలు చేపడుతున్నా స్పందన లేదన్నారు. కలెక్టర్ వంతు కషి చేసినప్పటికీ సంబంధిత బిల్లులు రాష్ట్ర స్థాయిలో ఆగిపోవడం విచాకరం అన్నారు. తక్షనం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు అన్నింటినీ చెల్లించాలన్నారు. శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యుఎస్) స్కీంలలో పని చేస్తున్న వాల్, పంప్ ఆపరేటర్స్, ఎలక్ట్రిషియన్‌లు, వాచ్‌మెన్‌లు తదితర కాంట్రాక్టు కార్మికులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాటిట్యూ తదితరం తక్షణమే చెల్లించాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారిపక్షాన సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ రిలేదీక్షల్లో శ్రీసత్యసాయి కార్మికులు ఎం.వన్నూరప్ప, శ్రీనివాసులు, చిన్నరంగస్వామి, సాయి, ఎం.శంకర్, శ్రీరామ్‌రెడ్డి కార్మికులు బి.నాగరాజు, ఎం.నాగరాజు, ఆర్.ప్రకాష్, ఇ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొండంత కష్టాలను అధిగమించి ఉన్నత విద్యను పూర్తి చేసిన సాకే భారతికి పెద్దఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పేదరికంలో మగ్గుతున్న భారతి కుటుంబానికి తోడ్పాటు, సహకారం అందించేందుకు పెద్దఎత్తున మనసున్న వ్యక్తులు ముందుకొస్తున్నారు. ఆమె ఇంటికి నిత్యం అనేక మంది వచ్చి ఇన్ని కష్టాల్లో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న ఆమె జీవితం ఒక ఆదర్శం అని చెబుతున్నారు. ఇంతటి ఆదరణ, అభిమానాలు వెల్లువెత్తుతున్న తరుణంలో ప్రభుత్వం వైపు నుంచి స్పందన కనిపించింది. ఆమెకు రెండు ఎకరాల వ్యవసాయ పట్టాను అందించారు. అయితే ప్రభుత్వం ద్వారా అందిన సాగుభూమి కొండలో ఉండడం... అది సాగుకు అనువుగా లేని పరిస్థితులు ఉండడంతో అందరూ ఇదేమి ఔదార్యం అంటూ నిట్టూర్పు విడుస్తున్నారు.

ఈ కొండలోనే సాకే భారతికి రెండు ఎకరాల భూమి కేటాయించారు...!

ఇదేమి సాయం..!?

◆ కొండలో సాకే భారతికి పట్టా ◆ 30 కిలోమీటర్ల దూరంలో భూమి ◆ ప్రభుత్వ తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సాకే భారతి ఎస్‌కె యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి అందుకున్న తరువాత పెద్ద ఎత్తున ఆమె పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగింది. కష్టాలను జయించి పిహెచ్‌డి తీసుకున్న ఆమెను అభినందిస్తూ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే క్రమంలో జిల్లా అధికార యంత్రాంగం కూడా ఆమెను గుర్తించింది. సోమవారం నాడు కలెక్టర్ గౌతమి ఆమెను పిలిపించి అభినందనలు తెలియజేశారు. ఇదే సమయంలో ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందని చెబుతూ రెండు ఎకరాల భూమిని ఆ కుటుంబానికి ఇస్తున్నట్టు ప్రకటించడమే కాకుండా పట్టానూ అందజేశారు. జూనియర్ అధ్యాపకురాలి ఉద్యోగం కాంట్రాక్టు పద్ధతిలో ఇస్తామని సాకే భారతికి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇది చూసి అందరూ హర్షం వ్యక్తం చేశారు.

రెండు ఎకరాల వాస్తవ పరిస్థితి ఇది...

కలెక్టర్ గౌతమి చేతులు మీదుగా అందుకున్న రెండు ఎకరాలు ఎక్కడా అని ఆరాతీయగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారతి కుటుంబం ఉంటున్నది శింగనమల మండలంలోని నాగులగుడ్డం గ్రామం. ఇది గార్లదిన్నె మండల కేంద్రానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రభుత్వం ఇప్పుడు ఆమెకు ఇచ్చిన రెండు ఎకరాల పట్టా చూస్తే ఈ గ్రామం నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. నాగులగుడ్డం నుంచి శింగనమల అవతలు ఐదారు గ్రామాలు దాటి ఉంది. అది కూడా సరైనదా అంటే పైన కనిపిస్తున్న కొండ. అందులోనూ ఈ రెండు ఎకరాలు ఎక్కడుందో ఈ స్థలాన్ని గుర్తించిన అధికారులకే తెలియాలి. అక్కడికి పట్టాను తీసుకున్న తరువాత అంతదూరంలో భూమిని తాము ఏమి చేసుకోగలమని అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ఇందుకు అధికారులు 'మౌనంగా ఉండండి మీకు మీ ప్రాంతంలో మార్చి తరువాత పట్టా అందజేస్తాం'.. అంటూ అధికారులు వారిని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం గమనార్హం.



Adangal Report

జిల్లా: అనంతపురం				మండలం: SINGANAMALA, శింగనమల				గ్రామం: SODANAPALLE, సోదనపల్లి				Survey No:: 9-2		
క్రమ సంఖ్య	సర్వే నెం	పూర్తి విస్తీర్ణం	సాగుకు పనికి రాని విస్తీర్ణం	సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం	భూమి స్వభావం	శిస్తు (రూ.)	భూమి వివరణ	జల ధారము	ఆయకట్టు విస్తీర్ణం	ఖాతా నెంబరు	పట్టాదారు పేరు (తండ్రి/భర్త పేరు)	అనుభవదారుని పేరు (తండ్రి/భర్త పేరు)	అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు)	అనుభవ స్వభావం
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
1	9-2	1.56	1.56	0	రాళ్ళ గుట్ట	0.67	U.A.W	వర్షం	0	20001403	రాళ్ళ గుట్ట (రాళ్ళ గుట్ట)	రాళ్ళ గుట్ట (రాళ్ళ గుట్ట)	1.56	unknown

ఈ రెవిన్యూ రికార్డు ... 01/08/2023 4:53 pm IP number : 117.209.250.75 ద్వారా ప్రింట్ చేయబడినది

కొండగుట్టగా ఆన్‌లైన్‌లో కన్పిస్తున్న సాకే భారతికి కేటాయించిన భూమి వివరాలు

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం కావాలి : సాకే భారతి

తాను అసిస్టెంట్ ప్రొఫెసర్ కావాలన్నది తన లక్ష్యమని భారతి చెబుతున్నారు. అధికారులు మాత్రం తమ పరిధిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయడనికి జూనియర్ లెక్చరర్ పోస్టు ఒకటి గుత్తి సమీపంలో ఉందని చెబుతున్నారు. అక్కడ చేరుతామంటే ఇస్తామని చెబుతున్నారు. మరి ఉద్యోగంలో చేరుతారా అని అడిగిన దానికి భారతి స్పందిస్తూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కావాలన్నది తన ఆశయమని దాని కోసం ప్రయత్నిస్తానని చెబుతోంది. ఎస్‌కెయులో బ్యాక్‌లాక్‌లో పోస్టు ఖాళీగా ఉందని ఆమె చెప్పుకొచ్చింది. ప్రభుత్వాన్ని తాను కోరుతున్నది ఇదొక్కటే ఇంకేమి వద్దు... తనకు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేస్తోంది.



తనకు కేటాయించిన భూమి పట్టాను చూపిస్తున్న సాకే భారతి

నేడు చంద్రబాబునాయుడు రాక



ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నాడు ఉమ్మడి అనంతపురం జిల్లాకు రానున్నారు. రాయలసీమ ప్రాజెక్టుల పరిశీలన యాత్రలో భాగంగా ఆయన పర్యటించనున్నారు. చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు నాయకులతో కలిసి మంగళవారం నాడు పరిశీలించారు. చంద్రబాబు నాయుడు బుధవారం రాత్రి బస చేయనున్న ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. కర్నూలు, కడప జిల్లా నుంచి బుధవారం రాత్రికి అనంతపురం నగరానికి చేరుకుంటారు. 3వ తేదీన శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలిస్తారు. ఉరవకొండ వద్ద ఉన్న సామూహిక బిందు తుంపర సేద్యం ప్రాజెక్టు, అక్కడి నుంచి బిటిపికి ఎత్తిపోతల పథకం, పేరూరు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించనున్నారు. అక్కడి నుంచి సాయంత్రం చిత్తూరు జిల్లాకు వెళ్లనున్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి

◆ స్నేహలత ఆసుపత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యుల నిరసన ◆ డిఎంహెచ్‌ఓ యుగంధర్ విచారణ

మృతి చెందిన శిశువుతో ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భస్థ ఆడ శిశువు మృతి చెందిన సంఘటన అనంతపురం స్నేహలత ఆసుపత్రిలో మంగళవారం చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే శిశువు మృతి చెందిందని బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... అనంతపురం నగరంలోని 5వ రోడ్డు నివాసం ఉంటున్న రేష్మా అనే గర్భిణి పురిటి నొప్పులతో స్నేహలత ప్రయివేట్ ఆసుపత్రిలో సోమవారం రాత్రి చేరింది. వైద్యులు గర్భిణికి సిజేరియన్ చేసి ప్రసవం చేశారు. ఆ సమయంలో గర్భంలో ఉన్న ఆడ శిశువు శరీరానికి కత్తిగాట్లు పడి తీవ్ర రక్తస్రావం జరిగి శిశువు మృతి చెందింది. వైద్యులు గర్భంలోనే శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులకు తెలిపారు. శిశువు శరీరంపై గాట్లు ఉండడంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి వైద్యులను అడిగారు. దీనికి వారు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో శిశువు మృతదేహంతో ఆసుత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధితులకు సిపిఎం నగర కమిటీ నాయకులు రామిరెడ్డి, వలీ, మసూద్‌లు మద్దతు తెలిపారు. ఆసుపత్రి వద్ద చేరుకుని కుటుంబ సభ్యుల పక్షాన ఆందోళన నిర్వహించారు. స్నేహలత ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో చిన్నారుల మరణాలు సంభవిస్తున్నాయన్నారు. తక్షణం ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఒకటవ పట్టణ సిఐ రెడ్డప్ప నేతృత్వంలో పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇదే సమయంలో గర్భస్థ శిశువు మరణం విషయం తెలుసుకున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ యుగంధర్ స్నేహలత ఆసుపత్రికి చేరుకుని యాజమాన్యంతో విచారణ చేపట్టారు. బిడ్డ గర్భంలో మృతి చెందిందని, అందుకే గర్భిణికి నొప్పులు వచ్చి ఆసుపత్రిలో చేరారని డిఎంఅండ్‌హెచ్‌ఒకు తెలిపారు. ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి చెందిందని సిపిఎం నాయకులు డిఎం అండ్‌హెచ్‌ఒ దృష్టికి తీసుకెళ్లారు. చేసిన తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఘటనను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆసుపత్రి వల్ల మరొకరి ప్రాణాలు కోల్పోకుండా ఉండాలంటే స్నేహలత ఆసుపత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్‌ఓ మీడియాతో మాట్లాడారు. గర్భస్థ శిశువు మరణంపై అనుమానలు ఉన్నాయని, ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.



మృతి చెందిన శిశువు

ఎస్.గూడూరులో ఉద్రిక్తం

◆ దళితులు, అగ్రవర్ణాల మధ్య ఘర్షణ ◆ అధికారుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

ప్రజాశక్తి-పుట్లూరు

మండల పరిధిలోని ఎస్.గూడూరులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో ఆదివారం మొహరం వేడుకల సందర్భంగా ఎస్సీలు, అగ్రకులాల వారి మధ్య మొదలైన ఘర్షణ ఉద్రిక్తతలకు దారితీసింది. రెండు వర్గాలకు చెందిన వారు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. సోమవారం రాత్రి ఎస్సీలపైన నిర్భయ కేసు, అగ్రకులాలపై ఎస్సీ,ఎస్టీ కేసులను నమోదు చేయాలంటూ ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఆర్డీవో మధుసూదన్ గ్రామంలో మంగళవారం ఉదయం పర్యటించారు. ఇరువర్గాల వారితో వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని వారికి సూచించారు. ముందుగా ఎస్సీ కాలనీకి వెళ్లి అక్కడి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీలు మాట్లాడుతూ గ్రామంలో అగ్రకులాల వారు మంచినీళ్లు, పాల ప్యాకెట్‌లు, నిత్యావసరకులు తమకు ఇవ్వకుండా ఇబ్బందుల పాలుజేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. కావాలనే తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వాపోయారు. అక్కడి నుంచి అధికారులు అగ్రకులాలకు వారితో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. తాము గ్రామంలో ఎస్సీలకు ఏవీ ఇవ్వకుండా అడ్డుకోవడం లేదంటూ అధికారులకు తెలిపారు. గ్రామంలో చిన్నచిన్న ఘర్షణలను పెద్దవి చేసుకోవద్దని అధికారులు వారికి సూచించారు. అనంతరం రెండు వర్గాలకు సంబంధించిన పెద్ద మనుషులను సచివాలయంలోకి పిలిపించుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సచివాలయం వైపు వెళ్తుండగా అగ్రకులాల వారు వారిని అడ్డుకున్నారు. తమ గ్రామం సమస్య తామే పరిష్కరించుకుంటామని వారికి చెప్పారు. అక్కడే ఉన్న పోలీసులకు కలుగుజేసుకుని ఎమ్మార్పీఎస్ నాయకులను సచివాలయంలోకి వెళ్లకుండా వెనక్కి పంపించారు. అనంతరం గ్రామపెద్దల సమక్షంలో అధికారులు మాట్లాడి ఇరువర్గాల వారికి సర్దిచెప్పారు. అధికారులు దళితులను తీసుకువెళ్లి మంచి నీరు, నిత్యావసర సరుకులను ఇప్పించారు. దీంతో సమస్య సద్దుమణిగింది. అనంతరం డీఎస్పీ వెంకట శివారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరక్కుండా ఉండేందుకు పోలీస్ పికెట్‌ను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మోహన్ కుమార్, ఎంపీడీవో యోగానందరెడ్డి, ఈఓఆర్‌డి ఆనంద ప్రసాద్, తాడిపత్రి డీఎస్పీ గంగయ్యతో పాటు తాడిపత్రి, పుట్లూరు సిఐలు ఇటుకలపల్లి, తాడిపత్రి, నార్పల, యల్లనూరు ఎస్ఐలు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు, అధికారులు

కార్పొరేషన్‌లో పిచ్చికుక్క స్వైరవిహారం

ముగ్గురిని కరిచిన వైనం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ కార్పొరేషన్‌లో మంగళవారం ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. ఇంటి పన్ను చెల్లించడానికి వచ్చిన ఆర్‌ఎంపి వైద్యుడిని కరిచింది. అలాగే రికార్డు అసిస్టెంట్ వెంకటేష్‌పై దాడి చేసి కొరికింది. అంతేకాక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని మంజు కూడా కరవడంతో ఉద్యోగులు భయాందోళనలు చెందారు. రెవెన్యూ కౌంటర్‌లోని డేటా ఆపరేటర్ నగేష్‌పై సైతం కుక్క దాడి చేయడానికి ప్రయత్నించగా తనవద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను విసిరేసి ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. పిచ్చికుక్కను తరిమివేసే క్రమంలో కుక్క ప్రమాదవశాత్తు మరణించింది. దీనికి జతగా కలిసిన మరో కుక్క తప్పించుకుని పారిపోయింది. కాగా నగరంలో పందులు, కుక్కల బెడద నుంచి రక్షించాలని సోమవారం స్పందనలో కార్పొరేటర్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలోనే సాక్షాత్తూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేయడం మరింత విమర్శలకు తావిస్తోంది. మూడు రోజుల క్రితం జరిగిన స్టాండింగ్స్ కమిటీ సమావేశంలో సైతం సభ్యులు పిచ్చికుక్కల అంశంపై తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అయితే ఫైల్ జాయింట్ కలెక్టర్ పరిశీలనలో ఉందని కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపే విషయంలో తిరుపతికి చెందిన స్వచ్ఛంద సంస్థకు రిజిస్ట్రేషన్ లేకపోవటం వల్లే ఆలస్యం అవుతోదని, దీనిపై జాయింట్ కలెక్టర్ చర్యలు చేపట్టిన వెంటనే వాటిని నియంత్రణ దిశగా చర్యలు చేపడతామని కమిషనర్ భాగ్యలక్ష్మి స్టాండింగ్ కమిటీ సభ్యులకు వివరించారు. ఏదిఏమైనా కార్పొరేషన్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక నగరంలో ఎలా ఉందో అధికారులు అర్థం చేసుకోవాలని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నగరంలో కుక్కలు, పందుల బెడద నుంచి కావాలని స్థానికులు కోరుతున్నారు.

కుక్క కాటుకు గురైన బాధితుడు

ఒక్క ఎకరాకైనా నీరు ఇచ్చారా..?

మాజీ మంత్రి పరిటాల సునీత

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి అధికారంలోకి వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో ఒక్క ఎకరాకైనా పూర్తి స్థాయిలో సాగునీరు ఇచ్చారా అని మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని ప్రశ్నించారు. ఈ నెల 3వ తేదీన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆత్మకూరు మండలంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆమె పార్టీ శ్రేణులతో మంగళవారం అనంతపురంలో సమావేశం నిర్వహించారు. చంద్రబాబు పర్యటన విజయవంతం అయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నేతలతో చర్చించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరు చూస్తుంటే పేరూరు ప్రాజెక్టును ఆయనే కట్టేశాను అనేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పేరూరు ప్రాజెక్టుకు రూ.10 కోట్లతో నీరు తెస్తానని చెప్పి ప్రగల్బాలు పలికారన్నారు. కాలవల తవ్వకం పేరుతో కోట్ల రూపాయలను వంకల పాలు చేసిన ఘనత ప్రకాష్ రెడ్డికే దక్కుతుందన్నారు. వర్షాధారంగా నీరు వస్తే అదికూడా ఆయనే తెచ్చానని గ్లోబెల్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. తాము శాశ్వత ప్రాతిపదికన నియోజకవర్గానికి నిలిచిపోయేలా ప్రాజెక్టులు నిర్మించాలని భావించామని తెలిపారు. చంద్రబాబు నాయుడు గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించక పోయి ఉంటే కియా పరిశ్రమ కూడా వచ్చేది కాదని అన్నారు. నాలుగేళ్లుగా మీరు చేసింది ఏంటో చెప్పకుండా వైయస్ హయాంలో ఇంత చేశాం... అంత చేశాం అంటూ ప్రగల్బాలు పలుకున్నారన్నారు. కనీసం పనులు చేసిన సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా వారిని బెదిరించి డబ్బులు ఎగ్గొట్టారన్నారు. నాలుగేళ్ల వైసిపి పాలన ప్రజలకు ఒక శాపం లాంటిదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు బుద్ధిచెబుతారన్నారు.

ప్రాజెక్టుల పేరుతో టిడిపి మోసం

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అధికారంలో ఉన్నన్ని రోజులూ టిడిపి ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో ధన దోపిడీ చేసిందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం నాడు అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథిగహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు నాయుడుకు చిత్తశుద్ధి ఉందంటే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత హంద్రీనీవాను 40 టిఎంసిల సాగునీటి ప్రాజెక్ట్‌గా మార్చి మొదటివిడతగా జీడిపల్లి రిజర్వాయర్ వరకు పనులు పూర్తి చేశారు. ఆయన మరణానంతరం కాంగ్రెస్ పార్టీ హయాంలో 2012లో జీడిపల్లి రిజర్వాయర్‌కు నీళ్లు వచ్చాయన్నారు. అప్పట్లో పేరూరు జలసాధన సమితి పేరుతో పేరూరు డ్యాంకు హంద్రీనీవా నీటిని ఇవ్వాలని తాను ఉద్యమాన్ని తీసుకొచ్చానని గుర్తు చేశారు. కేవలం 10 కోట్ల రూపాయల ఖర్చుతో పేరూరు డ్యాంకు హంద్రీనీవా నీళ్లు ఇవ్వొచ్చని టిడిపి అధికారంలో ఉండగా తాను అనేకమార్లు చెప్పాన్నారు. ఇదే విషయాన్ని చంద్రబాబు దష్టికి విలేకరులు కూడా తీసుకెళ్లారన్నారు. అయితే దీని గురించి పట్టించుకోలేదన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే పేరూరు డ్యాంకు ఒక టిఎంసి నీటిని కేటాయిస్తూ జీవో తెచ్చామన్నారు. దాతలు, రైతుల సహకారంతో పెన్నానదిలో 40 కిలోమీటర్ల కాలవ తవ్వించి పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చామన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం టిడిపి చేసింది శూన్యం అన్నారు. అలాంటి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుకు ప్రాజెక్టుల పరిశీలన చేసే అర్హత లేదన్నారు.

నేడు అవార్డుల ప్రదానోత్సవం

అనంతపురం : లలితకళా పరిషత్‌లో బుధవారం సాయంత్రం బళ్లారి రాఘవ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు ఎడిటర్ కార్యదర్శి పద్మజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

In The Court Of The 2nd Additiona District Judge :: Eluru
M.V.O.P.No. 684/2022

Between:
Atikala Venkata Rambabu ...*Petitioners*
AND
Gopati Ramanjaneyulu and Others ...*Respondents*

TO: R-1: Gopati Ramanjaneyulu, S/o. Tirupaul, Driver Of Lorry AP 02 TE 4988, R/o. Goddimmarri (V), Yallanur (M), Ananthapuram District.

పై నెంబరు నందు 1వ రెస్పాండెంటు వారిపై ఎన్ని పర్యాయలు సమన్సు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున. ది.10-08-2023వ ఉదయం గం|| 10:30 ని||లకు పై కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ ప్లీడరు గారు గాని హాజరు కావలెను. లేని ఎడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా : 10-08-2023

ఏలూరు వెంకటేశ్వరరావు
ఏలూరు శేషమహేష్ బాబు
అడ్వకేట్స్, ఏలూరు.
సెల్: 94401 88677

In The Court of the Hon'ble IV Addl. District Judge, Tirupati
O.S.No.28/2021

M.Muraleedhara Reddy & Others ...Plaintiffs
V/s
K.Mahesh and others ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS NO.2 BY WAY OF SUBSTITUTE SERVICE

D2) Mr. Narapu Reddy Sivajanardhan Reddy, S/o N.Sivarami Reddy, D.No.3-40, Nandipadu, Thadipathri, Ananthapur District.

Take Notice that, the Plaintiff has filed the above suit against you which stands posted to 18.08.2023 for your appearance Hence you are hereby required to appear before the above named Court on the aforesaid date at 10.30 am onwards either in person or through an advocate and file your objections else, the matter will be decided as exparte

Hearing date: 18.08.2023

R.MADHUSUDHAN RAO
Advocate, Tirupati

మహిళలపై హింసను నిర్మూలించాలి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసను నిర్మూలించి హింసలేని సమాజాన్ని నిర్మించుకుందామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. దేశం, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందూపురం నుంచి 28న ప్రారంభమైన పోరుయాత్ర 3న అనంతపురం జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు. కదిరి నుంచి తాడిపత్రి మీదుగా అనంతపురం నగరానికి చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఎదుట బహిరంగ సభ, కళాకారులతో విద్యార్థినులతో సదస్సు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి హాజరవుతున్నారని తెలిపారు.

జిల్లా గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

అనంతపురం కలెక్టరేట్ : రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు ఆధ్వర్యంలో గ్రూప్స్-1, 2, పోలీస్, ఉపాధ్యాయ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా గోవిందరాజులును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమా మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమా, మాజీ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారిణి వి.సుబ్బరత్నమ్మ, సీనియర్ అసిస్టెంట్ కె.శివశంకర్, ఇంతియాజ్ అహమ్మద్, బాషా, కావేరి పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

గుత్తి : మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని రాయలసీమ విమోచన సమితి కన్వీనర్ వై.రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషాకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఫైర్‌స్టేషన్ లేకపోవడంతో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆస్తి నష్టం జరుగుతోందన్నారు. అదే గుత్తిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే అగ్ని ప్రమాదాల నివారణకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల కార్యదర్శి పి.వెంకటరామిరెడ్డి, జిల్లా నాయకులు గురుశంకర్, రాయలసీమ విమోచన సమితి నాయకులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, కేశవ, కోటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT COURT-ANANTAPURAMU
G.O.P.NO. 50/2023

Between:
Kanekal Jabina Begum W/o Late Kanekal Chinna Sharmas Vali, D. No. 4/50, Near MRO Office, Vajrakarur (V)(M), Anantapuramu Dist Now Residence at D No 10/62, Upstairs, Ajuman Street, Guntakal Town ...**Petitioners**
AND
NIL.... ...**Respondents**

GENERAL NOTICE

పై నెంబరు దావాలో కనబరిచిన కనేకల్ జబీనా బేగం మరియు చిన్న షర్మస్ వలి అను ఇద్దరూ భార్యాభర్తలు, వీరికి షేక్ కనేకల్ రుమానా అంజామ్, షేక్ నుస్రత్ అంజుమ్ అనే ఇద్దరు అమ్మాయిలు మరియు షేక్ మొహమ్మద్ అమన్ అనే మైనర్ బాలుడు కలరు.

ఈ మైనర్ తండ్రి కనేకల్ చిన్న షర్మస్ వలి మరియు అతని సోదరులు కలిసి ఉమ్మడి వాస్తులు కొనియుండిరి. సదరు కనేకల్ చిన్న షర్మస్ వలి తేది:28/04/2021 లో చనిపోయినారు. ఈ మైనర్ బాలుడి ఉన్నత చదువులు చదివించుట గాను మరియు బాగోగులు చూసుకొనుటకు గాను ఈ కనేకల్ చిన్న షర్మస్ వలికి సంబంధించిన ఆస్తులలో వచ్చు వాటాలు అమ్ముటకు మైనర్ బాలుడి తల్లి కనేకల్ జబీనా బేగం (న్యాచురల్ గార్డియన్)కు వచ్చు వాటాలు 1వ ఐటంలో 7/16 భాగము, 2వ ఐటంలో 7/84 భాగము, 3వ ఐటంలో 7/64 భాగములు అమ్ముటకు పర్మిషన్ మంజూరు చేయుదురని పై కోర్టులో దావా పిటీషన్ దాఖలు చేసుకున్నారు. కావున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల 14/08/2023 వ తేదిన ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ, లేదా వకీలు ద్వారా పై కోర్టు నందు హాజరు అయి తెలియచేయవచ్చును.

SCHEDULE

Item No.1
Land situated within RD of Ananthapuramu and SRD of Uravakonda in Karuru Mandal, in Karuru Village Polam details.

Babu	Sy. No.	A.C.	Ac.
Circur Kushki	192-A	11.01 paiki	3.00
Circur Kushki	193-B	0.14 paiki	0.05

Three Acres and five cents only.

Bounded by:-
East:-Land belongs to K Somanath Reddy,
West:-Land belongs to Upparapalli Anjinaiah
North:-Land belongs to Kanekal Abdul Rahiman,
South:- Land belongs to Kanekal Sharmas Vali

Item No.2
Property situated in RD of Ananthapuramu, SRD of Guntakal, in Guntakal Mandel, in Guntakal Village Polarn.

Babu	Sy. No.	A.C.
Circur Punji	650	3.54 paiki Guntakal

Municipal Residential Area in present Ward No 23, at nearest Door No 671, in Plot No. 13, site boundaries.

Boundaries:-
East: Remaining site belongs to vendor.
West:20 Feet Road, North Gooty-Guntakal Road,
South:20 Feet Road

Measurements:
East to West:- 45 feet or 13.725 meters, North to South-on Eastern side 139 feet or 42.09 meters. North to South:- on Eastern side 138 feet or 42.09 rooters Total : 692.5 Sq. Yards or 581.7 Sq. Meters

Item No.3
House Property situated in within the RD of Ananthapurarnu and SRD of Guntakal in Guntakal Mandal, in Guntakal Village delails

Babu	Sy. No.
Circur Punji	451-A paiki Guntakal Municipal

area in New Ward No 15. in Present Ward No 20, Door No.20/32 Assessment No.10030000856 (12537), Tap Assessment No.1003008674, 1003004743, 1003003442, HSC No 44112, 09411, 02967, 25251, 19198 having same boundaries for house and site.

Bounded by:-
East:-Road, West :- Sandhu Rastha,
North:-House belongs to GP Thimma Reddy,
South:-House belongs to D. Sathyananda

Measurement for site:-
East to West 75 feet or 22.86 meters, North to South:16 feet or 4.87 meters Total 133.33 Sq. Yards

RCC Roof ground floor Measurements:-
East to West :75 Feet or 22.86 Meters, North to South : 16 Feet or 4.87 Meters Total : 1200 Sq. Feet

RCC Roof First floor Measurements:-
East to West : 75 Feet or 22.86 Meters, North to South 16 Feet or 4 87 Meters Total : 1200 Sq. Feet

RCC Roof Second floor Measurements:-
East to West 75 Feet or 22.86 Meters. North to South : 16 Feet or 4.87 Meters Total .1200 Sq Feet

RCC Roof Third floor Measurements:-
East to West 75 Feet or 22.86 Meters. North to South:16 Feet or 4.87 Meters Total : 1200 Sq. Feet

RCC Roof Forth floor Measurements:-
East to West 75 Feet or 22.86 Meters North to South :16 Feet or 4.87 Meters Total 1200 Sq. Feet

వాయిదా తేది:14/08/2023

(By order of the Court)

P. VENKATA NAIDU,
Advocate, Guntakal
Cell No. 7780432231

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT COURT-ANANTAPURAMU
G.O.P. NO.51/2023

Between:
Kanekal Noorjahan Pyari W/o Late Kanekal Sharmas Vali, D.No.4/35-A, Main Bazar, Vajrakarur (V)(M), Anantapuramu Dist. Now Residence at D M.M. Gate Road, Guntakal Town ...**Petitioners**
AND
NIL.... ...**Respondents**

GENERAL NOTICE

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా, ఇందులో కనపరచిన కనేకల్ నూర్జహాన్ ప్యారీ మరియు కనేకల్ షర్మస్ వలి ఇద్దరూ భార్యభర్తలు, వీరికి మైనర్ ఉజ్మా జారా అను బాలిక కలదు.

ఈ మైనర్ తండ్రి కనేకల్ షర్మస్ వలి తేది:11/11/2021 లో చనిపోయినారు. ఆయన అన్నదమ్ములు ఉమ్మడిగా ఆస్తులు కొనుగోలు చేసినారు. కావున ఈ మైనర్ బాలికను ఉన్నత చదువులు చదివించుట గాను మరియు ఆమె బాగోగులు చూసుకొనుటకు గాను ఈ కనేకల్ షర్మస్ వలికి సంబంధించిన ఆస్తులలో వచ్చు వాటాలు అమ్ముటకు న్యాచురల్ గార్డియన్ అయిన మైనర్ తల్లి కనేకల్ నూర్జహాన్ ప్యారీకు వచ్చు వాటాలు 1వ ఐటంలో 1/2 భాగము, 2వ ఐటంలో 1/6 భాగము, 3వ ఐటంలో 1/8వ భాగము వాటాలను (భాగములను) అమ్ముటకు పర్మిషన్ మంజూరు చేయుదురని పై కోర్టులో దావా పిటీషన్ దాఖలు చేసుకున్నారు. కావున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల 14/08/2023 వ తేదిన ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ, లేదా వకీలు ద్వారా పై కోర్టు నందు హాజరు అయి తెలియచేయవచ్చును.

SCHEDULE

Item No.1
Land situated within RD of Ananthapuramu and SRD of Uravakonda in Karuru Mandal. in Karuru Village Polam details.

Babu	Sy. No.	A.C.	Ac.
Circur Kushki	192-A	11.01 paiki	3.00
Circur Kushki	193-B	0.14 paiki	0.05

Three Acres and five cents only.

Bounded by:-
East: Land belongs to K. Somanath Reddy,
West: Land belongs to Upparapalli Anjinaiah,
North: Land belongs to K Chinna Sharmas Vali,
South: Land belongs to Namala Anjinaiah

Item No.2
Property situated in RD of Ananthapuramu, SRD of Guntakal, in Guntakal Mandal, in Guntakal Village Polam

Babu	Sy. No.	A.C.
Circur Punji	650	3.54 paiki Guntakal

Municipal Residential Area in present Ward No 23, at nearest Door No 671, in Plot No 13, site boundaries.

Boundaries:-
East: Remaining site belongs to vendor.
West:20 Feet Road, North Gooty-Guntakal Road,
South:20 Feet Road

Measurements:
East to West:- 45 feet or 13.725 meters, North to South-on Eastern side 139 feet or 42.09 meters. North to South:- on Eastern side 138 feet or 42.09 meters Total : 692.5 Sq. Yards or 581.7 Sq. Meters

Item No.3
House Property situated in within the RD of Ananthapurarnu and SRD of Guntakal in Guntakal Mandal, in Guntakal Village delails

Babu	Sy. No.
Circur Punji	451-A paiki Guntakal Municipal

area in New Ward No 15. in Present Ward No 20, Door No.20/32 Assessment No.10030000856 (12537), Tap Assessment No.1003008674, 1003004743, 1003003442, HSC No 44112, 09411, 02967, 25251, 19198 having same boundaries for house and site.

Bounded by:-
East:-Road, West :- Sandhu Rastha,
North:-House belongs to GP Thimma Reddy,
South:-House belongs to D. Sathyananda

Measurement for site:-
East to West 75 feet or 22.86 meters, North to South:16 feet or 4.87 meters Total 133.33 Sq. Yards

RCC Roof ground floor Measurements:-
East to West :75 Feet or 22.86 Meters, North to South : 16 Feet or 4.87 Meters Total : 1200 Sq. Feet

RCC Roof First floor Measurements:-
East to West : 75 Feet or 22.86 Meters, North to South 16 Feet or 4 87 Meters Total : 1200 Sq. Feet

RCC Roof Second floor Measurements:-
East to West 75 Feet or 22.86 Meters. North to South : 16 Feet or 4.87 Meters Total .1200 Sq Feet

RCC Roof Third floor Measurements:-
East to West 75 Feet or 22.86 Meters. North to South : 16 Feet or 4.87 Meters Total : 1200 Sq. Feet

RCC Roof Forth floor Measurements:-
East to West 75 Feet or 22.86 Meters North to South :16 Feet or 4.87 Meters Total 1200 Sq. Feet

వాయిదా తేది:14/08/2023

(By order of the Court)

P. VENKATA NAIDU,
Advocate, Guntakal
Cell No. 7780432231

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఉమాగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో సిఐటియు కార్యాలయంలో ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడేసిన కార్మికుల సొమ్మును తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలన్నారు. తాడిపత్రిలో ఉన్న లేబర్ కార్యాలయంలో ఐదు మండలాలకు సంబంధించి కార్మికుల క్లైములు 2019 నుంచి పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇసుక కొరతను నియంత్రించి సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించాలన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న ఎమ్మెల్యేలు, ఎంపీలకు వినతిపత్రాలు అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాగా ఎపి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శేఖర్ కార్మిక సంఘంలో కొనసాగితూనే ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, రైతుసంఘం నాయకులు చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, భవన నిర్మాణ కార్మిక సంఘం తాడిపత్రి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, రాజు, ఉపాధ్యక్షులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి-గుంతకల్లు

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కె.నరసయ్య, కార్యదర్శి ఎన్.రంగనాయకులు, సిఐటియూ జిల్లా కమిటీ సభ్యుడు దాసరి శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షుడు కసాపురం రమేష్ హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ మేరకు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. అలాగే సిపిఎస్ రద్దు చేయాలని, పదవీ విరమణ చేసిన కార్మికులను రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 15 తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ వి.మల్లికార్జునకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిమ్మప్ప, రామునాయక్, కార్మిక సంఘం నాయకులు జగదీష్, సురేష్, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో కారుణ్య నియామకాలు

అనంతపురం : స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో పనిచేస్తూ మృతిచెందిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద విసి రంగజనార్ధన మంగళవారం ఉత్వర్వులు జారీ చేశారు. కళాశాలలో పని చేస్తూ ఎస్.మహమ్మద్ రఫీ, సునీల్‌కుమార్ మృతిచెందారు. దీంతో విసి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిదర్, రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ, డిప్యూటీ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు హోర్మన్ షోరూం ప్రారంభం

హోర్మన్ షోరూం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని దివాకర్‌రెడ్డి బస్సు గోడౌన్ సమీపంలో నూతనంగా నిర్మించిన హోర్మన్ జర్మన్ టెక్నాలజీ డోర్ల షోరూం బుధవారం ప్రారంభించనున్నట్లు జీవై క్రియేటివ్స్ అధినేత జివై అన్వేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ హోర్మన్ సంస్థ అందిస్తున్న డోర్లు నాణ్యతకు భరోసాగా నిలుస్తాయని తెలిపారు. జర్మన్ టెక్నాలజీతో తయారు చేస్తున్న ఈ డోర్లు గాల్వనైజడ్ ఐరన్‌తో తయారు చేసి జింకు కోటింగ్‌తో అందించనున్నట్లు తెలిపారు. తమ పరిధిలో ఇప్పటికే కడపలో షోరూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతలో రెండో షోరూమ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో నెల్లూరు, హైదరాబాదు, కర్నూల్లో బ్రాంచిలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తమ వద్ద లభించే డోర్లు ఇంటికి వ్యాపార సంస్థలకు పరిశ్రమలకు కార్యాలయాలకు ఎంతో రక్షణగా నిలుస్తాయని తెలిపారు. మరిన్ని వివరాలకు తమ షోరూమ్ సందర్శించి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

కేటాయిపులకు అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలి

అనంతపురం : ఆయా కంపెనీలు జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన ఎరువులను సకాలంలో సరఫరా చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ ఆదేశించారు. మంగళవారం ఎరువుల కంపెనీ సేల్స్ అధికారులు, హబ్ మేనేజర్స్, జిల్లా మార్కుఫెడ్ మేనేజర్ పెన్నేశ్వరి, రేక్ ఆఫీసర్ రవితో జెడిఎ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల కంపెనీలు జిల్లాకు కేటాయించి ఎరువులను సరఫరా చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇప్పటిదాకా జిల్లాకు వచ్చిన ఎరువులను ఈ-పాస్‌లో నమోదు చేసి అమ్మకాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి ఆర్.బాలానాయక్, హబ్ మేనేజర్స్, ఎరువులు కంపెనీ సేల్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే 'గడప గడపకూ'

మహిళతో మాట్లాడుతున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి రూరల్ : ప్రజా సంక్షేమం కోసమే సిఎం జగనన్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం తీసుకొచ్చారని ఎమ్మెల్యే తనయులడు సాయిప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రూరల్ పరిధిలోని అర్డీటీ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణమ్మ, ఎంపిటిసి సగర రవికుమార్, వైసిపి నాయకులు ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, పల్లె నాగేశ్వర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'కాపు', 'మెట్టు'ను కలిసిన వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్

రాయదుర్గం : ఆంధ్రప్రదేశ్ వాల్మీకి, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన పొగాకు రామచంద్ర మంగళవారం రాయదుర్గంలో విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని వేర్వేరుగా వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా వారిని శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు భోజరాజునాయక్, గుమ్మగట్ట జడ్పిటిసి మహేష్, నాయకులు వన్నూరుస్వామి, ఓబులాపురం సర్పంచి మల్లికార్జున, బొజ్జి రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ప్లీనరీని జయప్రదం చేయండి

గుత్తి : భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ పిలుపునిచ్చారు. ఈమేరకు గుత్తిలో మంగళవారం ఇందుకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8,9వ తేదీల్లో గుంతకల్లులో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ నాయక్, నవీన్ చౌదరి, సుధాకర్ యాదవ్, రాజు, జిలాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీల నిర్మాణానికి భూమిపూజ

రాయదుర్గం : పట్టణంలోని కోతి గుట్ట ఆంజనేయస్వామి, కణేకల్ రోడ్డు శని మహాత్ముని ఆలయాల వద్ద మురికి కాలువల నిర్మాణానికి విప్ కాపు రామచంద్రారెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పోరాలు శిల్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, కమిషనర్ దివాకర్‌రెడ్డి, మున్సిపల్ వార్డు సభ్యులు లావణ్య, గోవిందరాజులు, దేవరాజ్, శారద, పద్మజ, శ్రీ లక్ష్మీ, కో ఆప్షన్ సభ్యులు నజీర్, గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM MACT -V AT BALLARI
M.V.C.No.668/2022

Between:
Smt.Harijana Arnpakka @ Madiga Chodappagari Ampamma And others ...**Petitioners**
AND
Rahamathulla.T and others ...**Respondents**

NOTICE
NOTICE TO RESPONDENT NO.1

1. Rahamathulla.T. @ Tailor Rehamthulla S/o R.Khaja Hussain, aged about 60 years, School bus bearing Reg No.AP02/TA-9822, R/o 9/370, driver of the A.V,.R. Gareeb Nagar, Kalyanadurgam Town, Ananthapura district.
2.A.V.R.Educational Trust, represented by Ambarapu Venkateswaralu Owner of the A.V.R. School Bus Bearing Reg No.AP02/TA-9822, R/o AVR English Medium School, Opp.RDT Hospital, Rayadurgam Road, Kalyanadurga, Ananthapura District,
WHEREAS, the above petitioners have filed the above claim petition under section 166 of IMV Act against you being the driver and owner of the AVR School Bus bearing Reg.No.AP 02/ TA 9822 for seeking compensation on account of death of petitioner No. l's mother who died in a motor vehicle accident that occurred on 14.10.2019 at about 6.30 p.m. at Reyalappa Doddi Village Cross Brahmasamudram, Kalyanadurgam, Kannepali Road, which comes under the jurisdiction of Bramhasamduram Police Station.
You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on 31/08/2023 at about 11.00 a.m. in the forenoon before this Honourable court to show cause against the above petition, failing wherein the petition will be heard and determined ex-parte.
Given under my hand and seal of the court on this 24th day of July 2023

(By order of the Court)

B.JAGANNATHA,
Advocate for the Petitioner, Ballari.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM MACT - V AT BALLARI
M.V.C.No. 40 & 76/2022

Between:
Ramesh T (MVC No.40/2022)
M.Narasimhulu (MVC No. 76/2022)
...**Petitioners**
AND
Raja Sekhar and others ...**Respondents**

NOTICE
NOTICE TO RESPONDENT NO.1

Raja Sekhar. I. @ Rajasekhar S/o. I. Guruswamy, aged about 30 years, rider of the motor cycle bearing Reg. No. TN 78/ U 9070 R/o.11-1-215, Nehuru Balala School, Ananthapur, now residing at D. No. 28/7/123, Hamali Colony, Ananthapur.
WHEREAS, the above petitioners have filed the above claim petition under section 166 of IMV Act against you being the rider of the motor cycle bearing Reg. No. TN 78/ U 9070 for seeking compensation on account of injuries sustained to them in a motor vehicle accident that occurred on 03.07.2018 at about 7.30 p.m. on Atmakur Muttala BT road beside Bommappaladinne, outkits of Muttala Village, Atmakur Mandal, within jurisdiction of Atmakur Police Station.
You are hereby directed to appear this court in person or by a pleader duly instructed on 31/08/2023 at about 11.00 a.m. in the forenoon before thi Honorable court to show cause against he above petition, failing wherein the petition will be heard and determined ex-parte.
Given under my hand and seal of the court on this 27th day of July 2023

(By order of the Court)

B.JAGANNATHA,
Advocate for the Petitioner, Ballari.

శ్రీ అశ్వర్థనారాయణ స్వామి మరియు శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం

A.పప్పూరు గ్రామము, పెద్ద పప్పూరు మండలం, అనంతపురం జిల్లా-515455,

తేది:01/08/2023

పై దేవస్థానముకు సంబంధించిన పనులు మరియు కార్య నిర్వాహణాధికారి కార్యాలయ పనులకు ఒక అటెండరును పొరుగుసేవ సంస్థ ద్వారా సరఫరా చేయుటకు (నియమించుటకు) ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీ వారు తమ కొటేషన్లు 07/08/2023వ తేది లోపల దేవస్థానము కార్యాలయము నందు సమర్పించవలెను.

యం.శ్రీనివాస రెడ్డి
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

యం.వి.సుబ్రమణ్యం
కార్యనిర్వాహణాధికారి

నీటి పంపింగ్ కోసం పరిశీలన

రాయదుర్గం : పట్టణానికి తాగునీరు అందించే ఎస్ఎస్ ట్యాంకుకు నీటి పంపింగ్ కోసం కమిషనర్ దివాకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. తుంగభద్ర డ్యాం నుంచి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని విడుదల చేసిన నేపథ్యంలో పట్టణానికి ప్రధాన నీటిసరఫరా అందించే కణేకల్ ఎస్ఎస్ ట్యాంకుకు త్వరలో నీటిని పంపింగ్ చేసే ఏర్పాట్లను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి చర్చించారు. విషయమై ఇంజినీరింగ్ సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి అనుమానాస్పద మృతి

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని మెచ్చిరి గ్రామంలో బోయ చౌడన్న (43) మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు, రాయదుర్గం అర్బన్ సి.ఐ లక్ష్మన్న ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌తో పరిసరాలను గాలించారు. పల్లేపల్లి గ్రామానికి చెందిన మృతుడు సోమవారం రాత్రి మెచ్చిరి గ్రామానికి వెళ్తానని తన బంధువుతో చెప్పి మోటార్ సైకిల్‌పై వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం కర్ణాటక - ఆంధ్ర సరిహద్దులో ఉన్న చెక్‌పోస్ట్ సమీపంలోని పొలం వద్ద దాహం దాహం అంటూ అరవడంతో బహిర్భూమికి వెళ్లినవారు నీరు తాగించినట్లు చెప్పారు. అయితే నీరు తాగి మృతి చెందడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

దాడిలో వ్యక్తి మృతి

గుత్తి : అప్పు విషయమై గొడవ పడిన సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తురకపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రవి చిల్లర దుకాణం నిర్వహించేవాడు. అదే గ్రామానికి చెందిన ధర్మరాజు అలియాస్ చిరంజీవి (35) దుకాణం వద్దకు వెళ్లి అప్పుగా బీడీల కట్ట ఇవ్వాలని దుకాణదారున్ని అడిగాడు. అయితే గతంలో అప్పు అధికంగా ఉందని అప్పు ఇచ్చేది లేదన్నాడు. దీంతో మాటామటాల పెరిగి చిరంజీవిపై రవి దాడి చేసి కిందికి తోసాడు. పైనుంచి మెట్లపై పడ్డ చిరంజీవి తలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ఆస్పత్రికి తీసుకెళారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కిడ్నాప్ కేసు ఛేదింపు

అనంతపురం కలెక్టరేట్ : బళ్లారి బైపాస్ రోడ్డులో రెండు రోజుల క్రితం చోటు చేసుకున్న కిడ్నాప్, హత్యాయత్నం కేసును మంగళవారం 2వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిఐ కే.ధరణికిషోర్ నిందితులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కర్నాటక రాష్ట్రం, రాయచూర్ జిల్లా, పూర్తిప్లి గ్రామ పంచాయతీ సర్పంచి ఎన్నిక విషయంలో కిడ్నాప్, హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. నిందితులు డి.హీరేహాల్ మీదుగా బెంగళూరు వెళ్తుండగా ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులు ప్రభాకర్, హనుమదాసు రాజు, ప్రశాంత్ వెంకటేష్, రవికుమార్, సంజయ్, సతీష్‌కుమార్, మహేష్‌ను కోర్టుకు హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కిడ్నాప్ కేసును ఛేదించిన సిఐ ధరణికిషోర్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ జిటి.నాయుడు, ఎస్ఐలు సుధాకర్‌యాదవ్, శ్రీకాంత్, సిబ్బందిని ఎస్పీ కె.శ్రీనివాసరావు అభినందించారు.

పలు గృహాల్లో చోరీలు

రాయదుర్గం : పట్టణంలోని గౌడ లేఔట్‌లో ఉన్న పలు ఇళ్లలో సోమవారం రాత్రి చోరీలు జరిగాయి. పీర్ల పండుగ సందర్భంగా దొంగలు ఇంటి తలుపు తాళం పగలగొట్టి బలవంతంగా బీరువాను తెరిచి అందులోని నగదు, వెండి, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. గౌడ లేఅవుట్ ఊరికి దూరంగా ఉండటం, అక్కడ తగినంత వీధి దీపాలు, రక్షణ లేకపోవడం.. ఇళ్లకు తాళం వేసి ఉండటంతో చోరీ జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. భారతి ఇంట్లో రూ.10వేలు, వెండి గాలి పట్టీలు, గంగాధర ఇంట్లో రూ.2వేలు, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణం ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. మరో ఇంటిలో తలుపులు తాళం విరగొట్టినప్పటికీ అది ప్రధానమైన ఇల్లు కాకపోవడం వల్ల అందులో వారికి ఏమీ లభ్యం కాలేదు. మరో ఇంటిలో చోరీ జరిగినప్పటికీ ఇంటి యజమాని మంగళవారం ఇంటికి రాకపోవడం వల్ల ఇంటిలో ఏమి చోరీ జరిగిందనే విషయం తెలియరాలేదు. కాలనీలో చోరీ జరిగిన విషయం పోలీసులకు తెలిపినట్లు తమకు రక్షణ కల్పించాలని కాలనీవాసులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పుట్లూరు : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మంగళవారం మండల పరిధిలోని కడవకల్లులో చోటు చేసుకుంది. బాధితులు బెస్త నరసింహులు వివరాల మేరకు.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంట్లోని సామగ్రితోపాటు ఇల్లు దగ్ధమైనట్లు వాపోయాడు. దీంతో సుమారు రూ.1లక్ష వరకూ నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థికసాయం అందజేయాలని కోరారు.

పలు వాహనాలు సీజ్

రాయదుర్గం : పట్టణంలో త్రైమాసిక వాహన పన్నులు చెల్లించని వాహనదారులపై ఆర్‌టిఎ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా ఐదు వాహనాలను సీజ్ చేసి ఆర్‌టిసి డిపో ఆవరణలో ఉంచినట్లు స్థానిక మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఎం.విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతాయన్నారు. పన్నులు కట్టనివారు పన్నులు ఇప్పటికైనా కట్టుకోవాలని కోరారు.

తాడిపత్రి : ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలపై దాడులు చేసి సీజ్ చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనతోపాటు ఇంటిలిజెన్స్ సిబ్బంది చుక్కలూరు రోడ్డు వద్ద 18 టన్నులతో వెళ్తున్న టిప్పర్‌ను సీజ్ చేయడంతోపాటు డ్రైవర్ పాణ్యం జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టణంలోని జాతీయ రహదారిపై మరో ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని డ్రైవర్ కుళ్లాయప్పను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రూరల్, అర్బన్ పోలీసులకు అప్పజెప్పినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని 44, 45వ డివిజన్‌లో ప్రత్యేక నిధులు రూ.57 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మేయర్ మహమ్మద్ వసీం మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో రోడ్లు, డ్రెయినేజీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతరం 11వ డివిజన్ పరిధిలో సాధారణ నిధులు రూ.18లక్షలతో చేపడుతున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతిసాహిత్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ నాగమోహన్, చంద్రారెడ్డి, కార్పొరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి, రాజేశ్వరి, అనిల్‌కుమార్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, లాలూ, శాంతిసుధ, బాలాంజినేయులు, కో అప్షన్ సభ్యులు శంశుద్దీన్ పాల్గొన్నారు.

బీటెక్ ప్రవేశాలకు సర్టిఫికెట్ల పరిశీలన

అనంతపురం : స్థానిక జెఎన్‌టియులో 2023-24లో బిటెక్, బి.ఫార్మసీ, అగ్రికల్చర్ విద్యలో ప్రవేశాలకు అర్హత సాధించిన విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వర్శిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ కిరణ్మయి, సిబ్బంది వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల తొలగింపుపై వైసిపి, టిడిపి నేతల ఘర్షణ

ఉరవకొండ : నియోజకవర్గంలో తమ పార్టీకి చెందిన సానుభూతిపరుల ఓటర్లు తొలగిస్తున్నారని టిడిపి, చనిపోయిన వారివి, స్థానికంగా లేని వారి ఓటర్లను తొలగించాలని వైసీపీ నాయకుల మధ్య నడుస్తున్న వివాదం మంగళవారం ఉరవకొండలో ఉద్రిక్తతకు దారితీసింది. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో నియోజకవర్గ ఎన్నికల ఓటర్ల నమోదు పరిశీలకులు, జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గంలోని తహశీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపికి చెందిన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి సానుభూతిపరులకు చెందిన 7800 ఓట్లు తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని నిలదీశారు. ఇందుకు కౌంటర్‌గా వైసిపి నాయకులు కేవలం చనిపోయిన వారివి, స్థానికంగా లేని వారివి మాత్రమే తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన ఓటర్ నమోదు పరిశీలకులు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఎవరి ఓట్లూ తొలగించలేదని, అభ్యంతరాలను మాత్రమే పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయన మాట్లాడుతుండగానే టిడిపి, వైసిపి నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఘర్షణకు దిగారు. దీంతో సమావేశం రసాభాసగా మారి తోపులాటకు దారితీసింది. ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హరినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు ఇరు పార్టీల నాయకులకు సర్దిచెప్పారు. అనంతరం టిడిపి నాయకులు ఎంపిడిఒ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశంలో వైసిపి నాయకులు తమపై దాడి చేసేందుకు పూనుకోవడం బాధాకరమన్నారు. ఓటరు నమోదు, తొలగింపు కార్యక్రమం పారదర్శకంగా జరగాలన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా, టిడిపికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

కలుషిత నీటిని అరికట్టాలి

పెద్దవప్పూరు : మండలంలోని రామకోటి కాలనీలో తాగునీటి కొళాయిల ద్వారా వస్తున్న మురికి నీటిని అరికట్టాలని ఎంపిడిఒకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ముందుగా ఎపి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామకోటి వాసులతో కలిసి ఎంపిడిఒ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి చేనేత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కలుషిత నీటిని అరికట్టి ప్రజలకు మంచినీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పామిశెట్టి గోవిందు, సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, చేనేత కార్మికులు చింత వెంకటరమణ, దాసరి ఓబులేసు, సిద్ధాంతం శ్రీనివాసులు, కాశెట్టి నారాయణస్వామి, చింతా విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

జలధికి తరలిన పీర్లు

పెద్దవప్పూరు : మొహరం వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో వెలసిన పీర్లస్వాములు మంగళవారం జలధికి తరలాయి. సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం అనంతరం స్వామివార్లను పురవీధుల గుండా మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించారు. అనంతరం జలధికి తరలించారు.

మాజీ ఎంపిటిసికి పలువురి నివాళి

నార్పల : అనారోగ్యంతో మృతిచెందిన మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి వేలూరు వెంకటనాయుడు మృతికి పలువురు నివాళు లర్పించారు. వెంకటనాయుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. దీంతో మంగళవారం స్వగ్రామానికి వచ్చిన మృతదేహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో అనంతపురం మార్కెట్ మాజీ యార్డు ఛైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, దుర్గం సర్పంచి రామాంజనేయులు, నార్పల ఉప సర్పంచి గువ్వల శ్రీరాములు, ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహ, తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యలుంటే తెలియజేయండి

తాడిపత్రి : పట్టణవాసులకు విద్యుత్ సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో తెలియజేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణవ్యాప్తంగా ఉన్న 36 వార్డుల్లో ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు (కరెంట్ పోల్స్), విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ ఉంటే వెంటనే సమాచారం అందజేయాలన్నారు. అలాగే విడతలవారీగా పట్టణ వాసుల సమస్యలు పరిష్కరించేందుకు ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వార్డుల్లో సమస్యలు ఉంటే సెల్..90000 03038కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

రక్తదాన శిబిరానికి స్పందన

గుత్తి : పట్టణంలోని శ్రీరామానుజన్ ఉన్నత పాఠశాలలో రెడ్‌ప్లస్ డోనర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈశిబిరాన్ని సిఐ ఎం.వెంకటరామిరెడ్డి ప్రారంభించగా 30 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ ప్లస్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు షేక్షావలి, కార్యదర్శి మాభీర్, గౌరవ సలహాదారు, మాజీ సైనికుడు రామస్వామి, వలి, ఖాజా మైనుద్దీన్, మున్నా, రానా, టి.తిమ్మారెడ్డి, శ్రీ రామానుజన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జయరాం, డైరెక్టర్ కృష్ణ డాక్టర్ వి.నాగేంద్ర, డాక్టర్ శేఖర్, జమీర్, దీపు తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ కేసులో నిందితులు అరెస్టు

కళ్యాణదుర్గం : మొహరం వేడుకల సందర్భంగా గత ఆదివారం పట్టణంలో రెండువర్గాల మధ్య జరిగిన ఘర్షణ కేసులో 8 మందిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్లు సిఐ తేజోమూర్తి తెలిపారు.

పొలంలో కేబుల్ వైర్ చోరీ

నార్పల : మండల పరిధిలోని మూగ తిమ్మంపల్లి గ్రామంలో రైతు రాజగోపాల్ పొలంలో సోమవారం అర్ధరాత్రి కేబుల్ వైర్ చోరీకి గురైంది. గుర్తు తెలియని దుండగులు సుమారు రూ.వేలు విలువజేసే 120 మీటర్ల కేబుల్ వైరును చోరీ చేసినట్లు రైతు వాపోయాడు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-నార్పల

సచివాలయ సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నాయనపల్లి, వెంకటాంపల్లి, నడిమిదొడ్డి పంచాయతీల్లోని సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో ఎప్పటికప్పుడు రికార్డులను నమోదు చేస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా వర్షాలు మొదలైనందున మలేరియా, డెంగ్యూ, డయేరియా, తదితర వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీదేవి, వహీదా, శ్రీహర్ష, కుళ్లాయిస్వామి, విఆర్‌ఒలు టిసి వెంకటరమణ, కేశవరెడ్డి, సచివాలయ సిబ్బంది కల్పన, ధరణి, కల్పన, నరసింహ, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు : వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కళ్యాణదుర్గం సబ్ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపాలయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి తరుణసాయి ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ సచివాలయాల వారీగా ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు వారి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్‌సిడీ సిడీ, ఆర్సీహెచ్, రక్తహీనత , హైరిస్కుతో ఉండే గర్భిణులు, ఆరోగ్యశ్రీ ఆపరేషన్ చేయించుకున్నవారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. అలాగే ప్రతి శుక్రవారం ఖచ్చితంగా ఫ్రైడే డ్రైడే పాటించి, నీటి తొట్టెల్లో ఉన్న దోమల లార్వాలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం తాలూకా టీబీ సూపర్‌వైజర్ సత్యనారాయణ, సిహెచ్ఒ శోభలత, పిహెచ్ఎన్ సరోజమ్మ, సూపర్‌వైజర్లు లీలావతి, సుమతి, టీబీ ఎస్టీఎస్ శివకుమార్, ఎంఎల్.హెచ్.పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్పల మండలంలో సచివాలయాల సిబ్బందితో మాట్లాడుతున్న ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహ

ఉరవకొండ : మండల పరిధిలోని రాకెట్ల పిహెచ్‌సిని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆశా డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు మీకు కేటాయించిన పరిధిలో ఎప్పటికప్పుడు ఆరోగ్య వివరాలను సేకరించాలన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ నాగరంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, స్వర్ణలత, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా తయారీ

బొమ్మనహాల్ : పకడ్బందీగా చేసి ఓటరు జాబితాను తయారు చేయాలని తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండలంలోని కోలగానహళ్లి, దర్గాహొన్నూరు, గోనేహాల్, నేమకల్లు, గోవిందవాడ, కల్లుహోళతోపాటు పలు గ్రామాల్లో చేపట్టిన ఓటరు జాబితా సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 40 పోలింగ్ బూత్‌ల్లో బిఎల్ఒలు ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా మృతిచెందినా, ఇళ్లల్లో లేకున్నా.. ఊరు విడిచి వెళ్లినా అలాంటి ఓటర్లను తీసివేయాలన్నారు. అలాగే కొత్త ఓటర్లు ఎవరైనా ఉంటే జాబితాల్లోకి ఎక్కించాలన్నారు.

ఓటరు నమోదుపై సమావేశం

గార్లదిన్నె : ఎన్నికల కమిషన్, కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఉషారాణి మాట్లాడుతూ బిఎల్ఒలు ఇంటింటికీ వెళ్లి పక్కాగా ఓటరు జాబితాను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ నరేంద్రనాథ్‌రెడ్డి, సిపిఎం కార్యదర్శి చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాల ధర్నా

తాడిపత్రి రూరల్ : ఎస్సీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమర్పి ంచిన దరఖాస్తులను తహశీల్దార్ కార్యాలయంలో చెత్తబుట్టలో వేయడాన్ని నిరసిస్తూ పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. వెంటనే అర్జీలను చెత్తబుట్టలో పడేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ మునివేలు, డీఎస్పీ గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా, పెద్దిరాజు, యాడికి లక్ష్మణ్, పెద్ద పుల్లయ్య, దేవి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం

గుత్తి : ఎఐటియుసి అనుబంధ సంస్థ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గుత్తిలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు, ఆటో యూనియన్ అధ్యక్షుడు వీరాంజనేయులు, ఉపాధ్యక్షుడు రజాక్, కార్యదర్శి నజీర్, సహాయ కార్యదర్శి కె. సురేష్, నాయకులు నాగార్జున, మురళి ఆచారి, బళ్లారి, సూరి, మస్తాన్, మహమ్మద్, బాషా, పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌పై టిడిపి నేతల ఆరోపణలు తగదు

రాయదుర్గం : రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, సిఎం జగన్ పాలన అధ్వాన్నంగా ఉందని టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం తగదని పురపాలక సంఘం అధ్యక్షురాలు పోరాళ శిల్ప, వార్డు సభ్యులు శారద, లావణ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపికి చెందిన కొందరు మహిళా నాయకులు సీఎంపై సైకో అంటూ ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా అలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వలిబాషా, సభ్యులు గోవిందరాజులు, దేవరాజ్, శివకుమార్, శ్రీలక్ష్మి, పద్మజ, అనిత, నాగవేణి, వైకాపా నాయకులు, శివ, నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా తాగునీరు సరఫరా చేయాలి

ఉరవకొండ : పట్టణంలో సక్రమంగా సరఫరా చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల ఇళ్లు ముట్టడిస్తామని సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పట్టణంలో దాదాపు 18 రోజుల నుంచి తాగునీరు లేక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నా రన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారాన్ని అడ్డపెట్టుకుని స్వప్రయోజ నాల పొందుతున్నారు తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ప్రజలకు తాగునీరు సరఫరా చేయకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

వారోత్సవాల్లో అధికారులు

ప్రజాశక్తి-గుంతకల్లు

బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు బిడ్డకు పట్టించడం ఆరోగ్యకరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి సూచించారు. పాత గుంతకల్లులోని రాతి శివాలయం ఆవరణలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు పట్టించాలన్నారు. అలాగే తల్లులు ఆకుకూరలు, పాలు, పండ్లు, కూరగాయలు, గుడ్లు, రాగిజావ తదితర బలవర్ధకమైన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ కె.అశ్విని, ఎఎన్ఎం షబీనా, వెల్ఫేర్ వరప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు శైలజ, తరిసా, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఆరోగ్యకరమని సిడిపిఒ భారతి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట 2వ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు పట్టించడం ద్వారా పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే పాలిచ్చే తల్లులు ఆకుకూరలు, పాలు, పండ్లు, కూరగాయలు, గుడ్లు, రాగిజావ తదితర బలవర్ధకమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యల్లనూరు సూపర్‌వైజర్ రాజమణి, పుట్లూరు సూపర్‌వైజర్ శాంతామని, నార్పల సూపర్‌వైజర్ సునాలిని, అంగన్‌వాడీ కార్యకర్తలు, చంటి బిడ్డల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

దొంగఓట్లను కాపాడుకునేందుకు ఎమ్మెల్యే కేశవ్ కుట్ర

ప్రజాశక్తి-ఉరవకొండ

నియోజకవర్గంలో ఉన్న దొంగ ఓట్లను కాపాడుకునేందుకు ఎమ్మెల్యే పయ్యావు కేశవ్ కుట్ర చేస్తున్నారని వైసిపి నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇన్ని రోజులూ పయ్యావుల కేశవ్ దొంగ ఓట్లతోనే గెలిచారని ధ్వజమెత్తారు. ఆ ఓట్లు తొలగిస్తే గెలవలేనని తెలిసి తన అనుచరులను రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారన్నారు. ఇప్పటివరకు కేవలం అభ్యంతరాలు మాత్రమే ఉన్నాయని, ఎవరి ఓట్లు తొలగించలేదని అధికారులు చెబుతున్నా 7,500 ఓట్ల తొలగించినట్లు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం కేశవ్ దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. వెంటనే ఇలాంటి రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎంపిపి చంద్రమ్మ, కురుబ, ఎంబిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేశులు, మాజీ ఎంపిపి ఎసి ఎర్రిస్వామి, ఉప సర్పంచి వన్నప్ప, కో ఆప్షన్ సభ్యుడు సలీం, వైసిపి నాయకులు బసవరాజు, ఓబన్న, వేమన్న, హనుమంతు, అంజి, జోగి భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయకపోగా సెల్ఫీలా..? : వైసిపి

ప్రజాశక్తి-రాయదుర్గం

మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు తాను అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధిని విస్మరించి వైసిపి హయాంలో పూర్తయిన పనుల వద్ద సెల్ఫీ వీడియోలు పెట్టి ఛాలెంజ్ చేయడం తగదని వైసిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఊడేగోళం వద్ద టెక్స్‌టైల్ పార్కు టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినా అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగాయన్నారు. దేవాదాయ శాఖ భూమి కావడం, సేకరించిన పరిశ్రమల ఏర్పాటుకు నిబంధనలు అడ్డు వచ్చాయన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో అక్కడ ఆరు గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పటికీ వారికి సబ్సిడీలు, రాయితీలు ఇచ్చి చేయూతను అందించింది సిఎం జగన్ అన్నారు. వీటితోపాటు అనేకమైన పనులను వైసిపి హయాంలో చేశామన్నారు. ఉన్న వాటిని వాస్తవాన్ని అంగీకరించకుండా కేవలం సెల్ఫీ వీడియోలతో అభివృద్ధి పనులు చేశామని చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. ఈసమావేశంలో వైకాపా పట్టణ కన్వీనర్ ముస్తాక్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, వార్డు సభ్యులు, సంజీవ, కోఆప్షన్ సభ్యులు నజీర్, నాయకులు రవి శివప్ప, ఇస్మాయిల్, నిజాముద్దీన్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.